# కృత్రిమ కరువు సృష్టించాలని ప్రయత్నిస్తున్నారు



- మేడిగడ్డ కుంగుబాటు గత ప్రభుత్వ డొల్లతనానికి నిదర్శనం
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

(వివరాలు 2లో)

కరీంనగర్

సూర్య
www.suryaa.com
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
బుధవారం 13 మార్చి 2024 10పేజీలు



# తెలంగాణ ఉన్నంత వరకు గులాబీ జెండా ఉంటుంది



- రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే దుఃఖం వస్తుంది
- ఓటు తమాషాకు వేయొద్దు. మొన్న తమాషాకు వేశారు
- తెలంగాణ గొంతును పార్లమెంటులో వినిపించాలి
- వినోద్ కుమార్‌ను ఎంపీగా గెలిపించాలి
- కరీంనగర్ కదరభేరిలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్





**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ ఉన్నంత వరకు గులాబీ జెండా ఉంటుందని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. కరీంనగర్‌లో జరిగిన కదనభేరి సభలో కేసిఆర్ మంగళవారం పాల్గొని మాట్లడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. మంచినీటి, సాగునీటి సరఫరాలో, కరెంటు సప్లయ్‌లో, ప్రజా సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం (మిగతా 2లో)

# ఓడేడు మానేరు వాగులో ఎదేచ్ఛగా అక్రమ దందా

- మానేరులో మట్టి పోసి రోజు లక్ష వసూలు చేస్తున్న అక్రమ దారులు
- చోద్యం చూస్తున్న అధికారులు



**సూర్యా ముత్తారం**

ముత్తారం మండలంలోని ఓడేడు మానేరులో ఎదేచ్ఛగా అక్రమ దందా కొనసాగుతుంది. మానేరు లో మట్టి పోసి రోజు దాదాపు ఎనభై వేల నుండి లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్న అక్రమ దారులు. చోద్యం చూస్తున్న అధికారులు. ఇంకేముంది అక్రమ దారుల దందా రోజుకు మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజిల్లుతుంది. రోడ్డుపై వెళుతున్న వాహనాలను ఏదేచంగా ఆపి డబ్బులు వసూలు చేస్తున్నారు. దీంతో లారీలలో, వ్యాన్లలో, కార్లలో, ద్విచక్ర (మిగతా 2లో)



# జగిత్యాల అభివృద్ధి నా బాధ్యత

- చివరి శ్వాస వరకు ప్రజలకు సేవలు అందిస్తా
- పదవి, హోదా శాశ్వతం కాదు ప్రజా సేవ ప్రధానం
- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**

జగిత్యాల అభివృద్ధి నా బాధ్యత, చివరి శ్వాస వరకు ప్రజలకు సేవలందిస్తా అని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆత్మరామ్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ జిఆర్‌దేశాయి, బీఆర్ఎస్ నాయకుల, కుల సంఘాల నాయకులు, తెలంగాణ ఉద్యమ కారులు, సుమారు 1000 మంది బీ ఆర్ఎస్, బిజెపి నాయకులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సమక్షంలో న్యాయవాది సతీష్‌రాజు, నాగుల కిషన్‌గౌడ్, హరి అశోక్ కుమార్, పడాల శ్రీనివాస్, రాగుల జ్యోతి పర్శారామ్, ఎలుగందుల రవి, పుల్లూరి సత్యనారాయణ, సింగం గంగాధర్, (మిగతా 2లో)



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

**సూర్య -కోరుట్ల**



గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల వ్యవధిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరిగిందని అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు వంటి పథకాలను అమలు చేశారని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు లు తెలిపారు. మరో రెండు పథకాలను రెండు నెలల వ్యవధి దాటకుండానే అమలు చేశారని అందులో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేశారన్నారు . సోమవారం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యం లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళా సాధికారిక దిశగా అడుగులు వేస్తోందని అందులో భాగంగా మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తుందని జువ్వాడి నర్సింగరావు ,జువాడి కృష్ణారావు ల నాయకత్వంలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామన్నారు .గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వర్గీయ మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు హయాంలో కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో పలు కాలనీలను ఏర్పాటు చేయడం జరిగిందని అందులో అర్బన్ కాలనీ, ఏసుకొని గుట్ట, మాదాపూర్ కాలనీ ,బీసీ కాలనీ నక్కల గుట్ట వంటి కాలనీలను ఏర్పాటు చేసి సుమారు 4500 మంది పేద మధ్యతరగతి కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు కట్టి ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ గడిచిన 10 సంవత్సరాలలో కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో కనీసం 100 ఇండ్లు కూడా నిర్మించి ఇవ్వకపోవడం బాధాకరమని మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో నియోజకవర్గంలోని ప్రతి నిరుపేదకు తప్పక న్యాయం చేస్తామని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ తెలిపారు. కావున అర్హులైన ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గతంలో మాజీ మంత్రి స్వర్గీయ రత్నాకర్ రావు ఏ విధంగా అయితే నూతన కాలనీలు ఏర్పాటు చేశారో అదేవిధంగా కోరుట్ల నియోజకవర్గం కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ల నాయకత్వంలో ఇందిరమ్మ ఇండ్ల ద్వారా మరో కొన్ని నూతన కాలనీలను ఏర్పాటు దిశగా కృషి చేస్తామని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ తెలిపారు.




## అంగన్వాడీ సెంటర్ లో పోషణ పక్వాడా

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల అర్బన్ 3 సెక్టార్ 44 వార్డు గంజ్ రోడ్ అంగన్వాడి కేంద్రంలో మంగళవారం పోషణ పక్వాడలో భాగంగా పోషన్ బీ..పడాయి బీ.. కార్యక్రమంను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సుపర్ వైజర్ స్వరూప రాణి పాల్గొని మాట్లాడుతూ ప్రీస్కూల్ తల్లులకు, కాలనీవాసులకు బాల్య సంరక్షణ విద్య ఈ సి సి ఈ సంసిద్ద అసెస్మెంట్ కార్డ్స్, ప్రాంతీయ సాంప్రదాయక ఆహార పద్ధతులు, పోషకాహారంపై తల్లులకు వివరించారు. అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించే ప్రీ స్కూల్ కార్యక్ర మాలలో పిల్లలను భాగస్వామ్యంలో చేయడం ద్వారా వారు శారీరకంగా, మానసికంగా, సామాజికంగా భాషా పరంగా అభివృద్ధి చెందుతూ బడికి సంసిద్ధులు అవడానికి దోహద పడుతుందని తెలిపారు. గర్భిణీ సమయం నుంచి పిల్లలు రెండు సంవత్సరాల వరకు గల వెయ్యి రోజుల కాల వ్యవధిలో తీసుకోవాల్సిన పోషకాహారం, రక్తహీనతను నివారించే, రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారం గురించి అవి తీసుకునే విధానం గురించి గర్భిణీలకు తల్లులకు కిశోర బాలికలకు పూర్తి అవగాహన కల్పించారు. ప్రతి ఇంట్లో కూడా పెరటి తోటలో పెంపకాన్ని న్యూట్రి గార్డెన్, విశిష్టతను కూడా వివరించి ప్రతి ఇంట్లో న్యూట్రి గార్డెన్ పెట్టాలని కూడా తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ నుండి కౌన్సిలర్ రజిత మాట్లాడుతూ 1098 టోల్ ఫ్రీ నెంబర్ గురించి, పిల్లలకు వారందించే సేవల గురించి తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం తల్లులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ స్వరూప రాణి, హెచ్ యూ బి గౌతమి, అంగన్వాడీ సెంటర్ టీచర్ తిరుమల దేవి, వార్డు మహిళలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారం పై విద్యార్థినులకు అవగాహన

**సూర్య జగిత్యాల**

జాతీయ పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం జగిత్యాల పట్టణం లోని పలు అంగన్వాడి కేంద్రాలలో పోషకాహారం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత రాణి బాలికల బాల్యారంభ విద్యపై అవగాహన కల్పించడంతోపాటు పరిశుభ్రమైన ఆహార అలవాట్లు, పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. రక్తహీనత వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ దాన్ని అధిగమించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత పరిశుభ్రత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ తదితర అంశాల గురించి తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు దయావతి, యతీశ్వరి, కళావతి, అరుణ, భాగ్యలక్ష్మి, నీలవేణి, లక్ష్మి, మాధవి పాల్గొన్నారు.





## ప్రజలకు మంచినీటి ఇబ్బంది రానివ్వద్దు

**సూర్య, మెట్ పల్లి టౌన్**

పట్టణ ప్రజలకు రానున్న వేసవికాలం దృశ్య మంచినీటి ఇబ్బందులను రానివద్దని మంగళవారం జరిగిన పురపాలక సంఘం సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఈ సర్వసభ్య సమావేశం చైర్ పర్సన్ రణవేని సుజాత సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించగా ఈ సమావేశానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ హాజరయ్యి, మాట్లాడుతూ ఎండాకాలం దృష్ట్యా సమ్మర్ యాక్షన్ ప్లాన్ మరియు పట్టణంలోని పరిశుద్ధ నిర్వహణ సానిటేషన్ సంబంధించిన యాక్షన్ ప్లాన్ చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అలాగే పట్టణంలో రంజాన్ పండుగ సందర్భంగా అన్ని మసీదులలో పారిశుద్ధ్య నిర్వహణ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే దివంగత నేత శాసనసభ్యుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని కల్వకుంట్ల సంజయ్ ని సభ ముఖంగా కోరారు. అనంతరం రాణవేణి సుజాత సత్యనారాయణ సర్వసభ్య సమావేశంలో పెట్టిన అన్ని అంశాలకు (24 అంశాలు) వైస్ చైర్మన్ తో సహా కౌన్సిల్ సభ్యులందరూ ఆమోదం తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు మరియు కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ టి.మోహన్, మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ డి.ఈ,ఇతర శాఖల అధికారులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తిర్మలాపూర్ లో పోషణ పక్షోత్సవాలు

**సూర్య గొల్లపల్లి**



మహిళాభివృద్ది శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిర్మలాపూర్ గ్రామపంచాయతీ అవరణలో మంగళవారం పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. మార్చ్ 9వ తేదీ నుండి మార్చ్ 23వ తేదీ వరకు పోషణ పక్వాడా కార్యక్రమాలు ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించాలి, పోషణ పక్వాడా లో భాగంగా ఈ సంవత్సరం 3 స్కీమ్ లు ఇవ్వటం జరిగింది. ఇందులో పోషణ భీ, పడాయి భీ, గిరిజన సంప్రదాయ ప్రాంతీయ %d% స్థానిక ఆహార పద్ధతులు, పోషకాహారం పై అవగాహన కల్పించడం, గర్భిణీల ఆరోగ్యం శిశు %d% చిన్న పిల్లల ఆహార ఆచరణలు. పై 3 స్కీమ్ ల ప్రకారం అన్ని అంగన్వాడీ సెంటర్ లలో పోషణ పక్షం కార్యక్రమాలు 23వ తేదీ వరకు నిర్వహించాలని జిల్లా సంక్షేమ అధికారిణి వాణి శ్రీ అన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోషణ పక్షం పోస్టర్స్ రిలీజ్ చేశారు. పిల్లల బరువు, ఎత్తులు ప్రతినెల సెంటర్ కి స్వయంగా వచ్చి చూపించడం, ఆహార పద్ధతులు మంచిగా పాటించిన ఇద్దరు తల్లులకు జిల్లా సంక్షేమ అధికారిణి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి వాణి శ్రీ , శిశు అభివృద్ధి పథకాధికారిణి నర్సింగారాణి , సెక్టార్ సూపర్వైజర్ మమత , జిల్లా పోషణ అభియాన్ కోఆర్డినేటర్ మధు , పంచాయతి సెక్రటరీ విక్రమ్, ప్రణీత గారు, గ్రామ కో ఆప్షన్ మెంబర్ మొహమ్మద్ అలి, అంగన్వాడీ టీచర్స్ లలిత, లాల్ భీ, హరిత ఆశ కార్యకర్తలు, గర్భిణీలు బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**సూర్య జగిత్యాల**



మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే నిజమైన స్వాతంత్రమని పలువురు వక్తలు అభివర్ణించారు. జగిత్యాల పట్టణంలోని వాల్మీకి ఆవాసం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో మహిళా దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వొద్ది శ్రీలత, న్యాయవాది భీమనాతిని ఉమాదేవి, రచయిత్రి కోటగిరి సంధ్యా రాణి తదితరులు పాల్గొన్నారు. మహిళలు చదువుతోపాటు, ఆర్థిక స్వావలం బనను సాధించినప్పుడే నిజమైన స్వాతంత్రం పొందినట్లౌ తుందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే ఆత్మవిశ్వాసంతో కుటుంబాన్ని చక్కగా పోషించుకో గలుగుతారన్నారు. సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్రం ట్రైనర్ నక్క కవిత, కవోష్ణ, వర్షిని తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్సి ఉచిత కోచింగ్ సద్వినియోగం చేసుకోండి

**- జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్**

**సూర్య జగిత్యాల**

తెలంగాణ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ స్టడీ సర్కిల్ లో డిఎస్సి ఉచిత కోచింగ్ను అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు చెందిన షెడ్యూల్ కులాల అభ్యర్థులకు ఏప్రిల్ 5 నుండి జూన్ 14 వరకు 2 నెలల కాలానికి ఉపాధ్యాయ నియామకాల డిఎస్సి కొరకు ఉచిత కోచింగ్ ను జగిత్యాల జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డు కులాల స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తోందన్నారు. అభ్యర్థులు టైట్ లేదా బిఈడి లో ఉత్తీర్ణత కలిగి ఉండాలని, టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ లో కూడా తప్పనిసరిగా ఉత్తీర్ణులై ఉండాలన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 12 నుండి 26 వరకు ఆన్ లైన్ వెబ్ సైట్ http://studycircle.co.in ద్వారా దరఖాస్తు చేసుకోగలరని కోరారు.



## రంజాన్ సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

**సూర్య జగిత్యాల టౌన్**

పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైనందున అన్ని వార్డులలోని మసీదుల్లో ఏర్పాట్లు పూర్తి చేయాలని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని ఈద్గా వద్ద మసీదులో డస్ట్ బిన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మసీదుల్లో హైమాస్ లైట్స్, నిరంతరాయంగా విద్యుత్, మంచి నీటి సరఫరా, ముస్లిం స్మశానవాటికలో పారిశుద్ధ్య పనులు చేయాలని, ఈద్గాల వద్ద పారిశుద్ధ్య ఏర్పాట్లను చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కమిటీ నాయకులు ముస్లిం పెద్దలు, కౌన్సిలర్లు. తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ ల పంపిణీ

**సూర్య మేడిపల్లి/భీమారం**



మండలంలోని వెంకట్రావు పేట్ గ్రామం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో 10వ తరగతి చదువుతున్న 70మంది విద్యార్థులకు మంగళవారం రోజు భీమయ్య, నాగమణి లు పరీక్ష ప్యాడ్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా భీమయ్య మాట్లాడుతూ ఈ నెల18న జరుగబోయే 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధించి గ్రామానికి గొప్ప పేరు తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజ్ ఠాకూర్ చొరవతోనే నగరానికి నిధులు

## -రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్

**సూర్య-గోదావరిఖని:**
రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చొరవతోనే నగర పాలక సంస్థ కు నిధులు రావడం జరుగుతోందని, ఇందులో భాగంగానే టియుఎఫ్ఐడిసి నిధులు విడుదలయ్యాయని ఇక్కడి నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన తన ఛాంబర్ లో మీడియాతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పాలనలో తాము మంజూరు చేయించిన నిధులనే తాము తెచ్చినట్లుగా కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నారని మాజీ శాసన సభ్యులు చందర్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. గతంలో టియుఎఫ్ఐడిసి నిధులు మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ అవి కాగితాలకే పరిమితమయ్యాయని నిధులు విడుదల కాలేదని తెలిపారు. నిధుల కొరతతో



అభివృద్ధి పనులు చేపట్టడానికి సతమత అవుతున్న తరుణంలో శాసనసభ్యులు గా రాజ్ ఠాకూర్ విజయం సాధించిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి రామగుండం నగర పరిస్థితిని వివరించి, టియుఎఫ్ఐడిసి నిధులు రూ.100 కోట్లు మంజూరు చేయించారని చెప్పారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో సిఎంఎ ప్లాన్ గ్రాంట్ పేరుతో నిధులు మంజూరు చేస్తున్నట్లుగా ఉత్తర్వులు ఇచ్చి సుమారు రూ.40 కోట్ల నుండి రూ.50 కోట్ల విలువైన పనులు పూర్తి చేసిన తరువాత వాటికి నిధులు విడుదల చేయకుండా ఏండ్ల తరబడి బిల్లులు చెల్లించకుండా కాంట్రాక్టర్ లను ఇబ్బందులకు గురి చేసిన సందర్భాన్ని మేయర్ గుర్తు చేశారు. రాజ్ ఠాకూర్ చొరవతో విడుదలైన టియుఎఫ్ఐడిసి రూ.100 కోట్లు, డిఎంఎఫ్ టి నిధులు రూ.10 కోట్ల కు సంబంధించిన అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం కానున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం మున్సిపల్ చట్టాన్ని మార్చి మేయర్ కు , కార్పొరేటర్లకు, స్థానిక ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు అధికారాలు లేకుండా చేసిందని, మునిసిపాలిటీ లకు నేరుగా నిధులు, ఆదాయం రాని దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మీడియా సమావేశంలో కార్పొరేటర్లు బొంతల రాజేష్, దాతు శ్రీనివాస్, ఇంజపురి పులేందర్, శంకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా పి.మల్లికార్జున్

**సూర్య-గోదావరిఖని:**





రామగుండం లయన్స్ క్లబ్ 2024-25 సంవత్సరానికి గాను నూతన కమిటీ అధ్యక్షులుగా పి.మల్లికార్జున్ ఎన్నికైనట్లు లయన్స్ క్లబ్ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని లయన్స్ క్లబ్ భవన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామగుండం లయన్స్ క్లబ్ 50 ఏళ్లుగా ఇక్కడ అనేక సామాజిక కార్యక్రమాలను స్వచ్ఛందంగా నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఉచిత కంటి ఆపరేషన్లు, కృత్రిమ అవయవాల ప్రధానం, పేదవారికి అన్నదానం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ముఖ్యంగా మరణానంతరం నేత్రదానం పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలని కోరారు. అధ్యక్షులుగా పి.మల్లికార్జున్ తో పాటు, సెక్రటరీ గా వడ్లకొండ ఎల్లప్ప, కోశాధికారిగా పాకాల గోవర్ధన్ రెడ్డి, మిగతా కార్యవర్గం కూడా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో లయన్స్ క్లబ్ సభ్యులు కజాంపురం రాజేందర్, బంక రామస్వామి, గుగ్గిళ్ళ రవీంద్రాచారి, రాజేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## పాత నేరస్తులు వారం వారం పోలీస్ స్టేషన్ లో హాజరు కావాలి

### శాంతి భద్రతలకు విఘాతం కలిపిస్తే చట్టపరమైన కఠిన చర్యలు

### ముత్తారం ఎస్సై మధుసూదన్ రావు

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలోని పాత నేరస్తులు వారం వారం పోలీస్ స్టేషన్ కు వచ్చి హాజరు కావాలని ముత్తారం ఎస్సై మధుసూదన్ రావు పేర్కొన్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్లో ఎస్సై పాత్రికేయులతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మండలాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని సిపి, ఏసిపి, మంథని సిఐ ల సూచనల మేరకు ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా పనిచేస్తున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులకు ప్రజాప్రతినిధులు, ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. మండలంలోని పాత నేరస్తులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామని, ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చాక, వారు ప్రతివారం వారం పోలీస్ స్టేషన్ కు వచ్చి హాజరు కావాలని ఎస్సై తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఏరియా సర్వే అధికారిగా జనార్దన్ రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఏరియా సర్వే అధికారి గా డి. జనార్దన్ రెడ్డి విధులలో చేరారు. ఇక్కడ పని చేసిన సర్వే అధికారి జైనుల బద్దీన్ కొత్తగూడెం కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జనార్దన్ రెడ్డి నియమితులయ్యారు. ఏ. ఎస్.ఓ ను సర్వేయర్ జి. శ్రీనివాస్, చైన్ మెన్ ఏ. లక్ష్మయ్య, వేగోలపు రవీందర్, చిందం సమ్మయ్య, శ్రీకాంత్ తదితరులు బోకే అందించి స్వాగతం పలికారు.



## గుండారం రిజర్వాయర్ లోకి శ్రీరాంసాగర్ నీరు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం గుండారం రిజర్వాయర్ లోకి మంగళవారం శ్రీరాంసాగర్ నీరును నింపుతున్నారు. డి-83 కా లువ ద్వారా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి నీటిని సరఫరా చేస్తున్నారు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో ఇరిగేషన్ అధికారులు రిజర్వాయర్ లోకి నీటిని నింపుతున్నారు. డి-83 కెనాల్ ద్వారా 605 క్యూసెక్కుల నీరు వస్తుందని పెద్దపెల్లి ఇరిగేషన్ డి.ఈ కొవ్వూరి రాజేందర్ తెలిపారు. 12ఫీట్ల 3 ఇంచుల కెపాసిటీ కలిగిన ఈ రిజర్వాయర్ లో 9 ఫీట్ల వరకు సాగునీరు నిండిందని, మొత్తం రిజర్వాయర్ ని%శీ%డగానే బుధవారం బేగంపేట చెరువులోకి, మంథని లోతట్టు ప్రాంతాలకు సాగునీరును వదులుతామని ఆయన తెలిపారు. డి.ఈ వెంట ఏ. ఈ ప్రసాద్ ఉన్నారు.



## కల్వచర్ల గ్రామ మున్నూరు కాపు యూత్ సంఘం కమిటీ ఎన్నిక

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కల్వచర్ల గ్రామ మున్నూరు కాపు యూత్ సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు,కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా రేండ్ల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా రేండ్ల సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా రేండ్ల శ్రీధర్, కోశాధికారిగా జంగిలి సదానందం, కార్యవర్గ సభ్యులుగా కూర నాగరాజు, రాపెల్లి తిరుపతి, వరాల హరీష్, కొట్టే శ్యామ్, గౌరవ అధ్యక్షులుగా కుడిది వేణుగోపాల్, ముఖ్య సలహాదారులుగా తోట శంకర్, కొప్పుల సునీల్ కుమార్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## నేటి నుంచి క్రీడా వార్షికోత్సవ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 & అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి గాను క్రీడా వార్షికోత్సవ వేడుకలను సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం లోని సి.ఇ.ఆర్ క్లబ్ నందు నిర్వహించబడునని అధికార ప్రతినిధి శ్రీ ముప్పిడి రవీందర్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. కావున క్రీడాకారులు, క్రీడాభిమానులు, ఉద్యోగులు ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

సూర్య పెద్దపల్లి



## మారేడుగొండ లో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**సూర్య-పెద్దపల్లి రూరల్**

గాయత్రి డిగ్రీ మరియు పీజీ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరమును రెండో రోజు మండలం లోని మారేడుగొండ గ్రామంలో లో నిర్వహించారు. జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ ఆవరణలోని పరిసరాలను మరియు చుట్టుపక్కల ప్రదేశాలను శుభ్రం చేశారు. ఈ శిబిరానికి ఎమ్మార్వో పి. రాజ కుమార్ విచ్చేసి మాట్లాడారు.ఎన్ఎస్ఎస్ వంటి కార్యక్రమంలో పాల్గొనడం వల్ల సమాజ స్థితిగతులు ఏవిధంగా ఉన్నాయని తెలుసుకోవడం జరుగుతుందని, చిన్న చిన్న విషయాలకు తొందరపాటుతో విద్యార్థులు బాధపడి సూసైడ్ చేసుకోవడం, అమ్మానాన్న ఇంట్లో ఏమో అన్నారని మానసికంగా కృంగి పోవడం ఇలాంటివి సమాజం మీద అవగాహన లేకపోవడం వలన జరుగు తుందని తెలిపారు. సమాజ సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా మనిషి యొక్క మానసిక, శారీరిక స్థితి గతులు మెరుగుపడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎంఏ. సమద్, అధ్యాపకులు సదానందం, ఆమని, ఎన్ఎస్ఎస్ వాలంటరీస్ పాల్గొన్నారు.



## రాఘవపూర్ లో ప్యాసెంజర్ రైళ్లను ఆపాలని వినతి

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలం లోని రాఘవ పూర్ రైల్వే స్టేషన్ లో సింగరేణి, రామగిరి ప్యాసెంజర్ రైళ్లను నిలుపాలని రామగుండం రైల్వే ఏరియా ఆఫీసర్ కృష్ణ మోహన్‌కి అందుగులపల్లి గ్రామస్థులు వినతిపత్రం అందించారు. కరోనా నాటి నుండి పాసెంజర్ రైళ్ళ ను నిలిపుదల చేసారని వెంటనే పునరుద్ధరించాలని వినతి లో కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపిటిసీ పందిళ్ళ లక్ష్మన్, మాజీ సర్పంచ్ కారే శారదా - శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు ఎండి గౌస్, మాజీ ఎంపిటిసి చీకటి సరోజన చంద్రయ్య,మాజీ సర్పంచ్ గుండా లక్ష్మి నారాయణ, నాయకులు ఎంచర్ల అంజయ్య సిద్ద గట్టయ్య, అప్పల హరీష్, ఇట్యాల సతీష్, అరె కుమార్, సిద్ద రవి, దామా రాజు, బొక్కల రవీందర్, కారే సది ఉన్నారు.

## ఐఎన్టియుసి ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్.జీ-3 ఏరియాలో వివిధ డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న మహిళలను శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ సంధర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మహిళతోనే మానవ మనుగడ అని, ఆమె సహకారం లేనిదే ప్రగతి శూన్యం అని, భార్యగా సమాన బాధ్యతలను నిర్వహిస్తూ గృహిణిగా, ఉద్యోగినిగా సేవలందిస్తున్న మహిళలను గౌరవించాలని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ధైర్యంతో, చాకచక్యంతో ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్య్ర కమంలో ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, సివిల్ సూపర్వైజర్ బెల్లం శ్రీనివాస్,శ్రావణ్,రవి,మహిళా ఉద్యోగులు మల్లికా, ఉష, జ్యోతి, రజిని,సరిత తదితరులు పాల్గొన్నారు



# సింగరేణి ఆధ్వర్యంలో ఈ ఏడాదిలో 1900 ఉద్యోగాల భర్తీ

- నూతన గనుల ఏర్పాటు కోసం ప్రత్యేక కృషి -సింగరేణిలో బీసీ లైజన్ ఆఫీసర్ నియామకం
-సింగరేణి ద్వారా మరో 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు
-సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో 800 మెగావాట్ల ప్లాంటు కు త్వరలో శంకుస్థాపన
-హైదరాబాద్ లో సింగరేణి అతిథి గృహ శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటన
- సింగరేణిని కాపాడి అభివృద్ధి చేసే బాధ్యత మాదే - సీఎండీ నేనావత్ బలం




**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ముఖ్య ఉద్దేశంతో ఈ ఏడాదిలో సింగరేణి ఆధ్వర్యంలో దాదాపు 1900 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. ఇందులో భాగంగా గత వారంలో 489 ఉద్యోగాల నోటిఫికేషన్లు జారీ అయ్యాయని.. మరో 1352 ఉద్యోగాల భర్తీకి అతి త్వరలో నోటిఫికేషన్లు విడుదల కానున్నట్లు ఆయన ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్ బంజారా హిల్స్లో నిర్మించనున్న సింగరేణి అతిథి గృహ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 134 ఏళ్ల చరిత్ర ఉన్న సింగరేణికి హైదరాబాద్ లో గెస్ట్ హౌస్ లేకపోవడం బాధాకరమని.. కార్మికులు, అధికారుల ప్రయోజనార్థం రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి గజాల స్థలాన్ని కేటాయించిందని తెలిపారు. సింగరేణి ప్రాంతానికి చెందిన తనకు ఈ అతిథి గృహాన్ని ప్రారంభించే అవకాశం లభించడం నిజంగా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. సింగరేణి విస్తరణ చర్యల్లో భాగంగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో జైపూర్ లో నిర్వ హిస్తున్న ప్రస్తుత 1200 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంగణంలో త్వరలో 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అలాగే రామగుండంలో ఉన్న జెన్ కో ఆధ్వర్యంలో దశాబ్దాల క్రితం నిర్మించిన ప్లాంట్ ఆవరణలో 800 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి ఆధ్వర్యంలో ఈ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలని యోచిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో సింగరేణి థర్మల్ సామర్థ్యం 2800 మెగావాట్లకు చేరుతుందన్నారు. అలాగే సింగరేణి సుస్థిర భవిష్యత్ కోసం, ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం కొత్త గనులను ఏర్పాటు చేయాలన్న దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా కేంద్ర బొగ్గు శాఖ మంత్రిని కలిసి తాడిచర్ల -2 గనిని సింగరేణికి కేటాయించేందుకు విజ్ఞప్తి చేయగా.. సానుకూల స్పందన లభించిందన్నారు. అలాగే నైనీ గని ప్రారంభానికి ఉన్న అవాంతరాలను తొలగించేందుకు ఒడిశా ముఖ్యమంత్రితో మాట్లాడించడం జరిగిందన్నారు. సింగరేణి ఆధ్వర్యంలోని రాష్ట్రంలోని భారీ జలాశయాలపై ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు, ఓపెన్ కాస్ట్ లపై పవన విద్యుత్ వంటివి ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు చేస్తున్నామన్నారు. సింగరేణి సమస్యలపై మానవీయ కోణంలో ముందుకు వెళ్తున్నామని... తాము తీసుకునే నిర్ణయాలన్నీ సింగరేణి ఉజ్వల భవిష్యత్కు బాటలు వేసేవిగానే ఉంటాయన్నారు. సింగరేణి సంపదను పెంచడమే తమ లక్ష్యమని.. అలా పెంచిన సంపదను కార్మికులకు పంచడమే ధ్యేయమని ప్రకటించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు వీలుగా డాక్టర్ బీఆర్.అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను త్వరలో ప్రారంభిస్తామని ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తుందనీ, ఈ సంస్థను అభివృద్ధి చేయడం, కొత్త ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సింగరేణిలో ఎస్సీ, ఎస్టీ లైజన్ ఆఫీసర్లు ఉన్న మాదిరిగానే బీసీ లైజనింగ్ ఆఫీసర్ నియామకాన్ని చేపట్టేలా చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ స్వాగతం పలుకుతూ 134 సంవత్సరాల చరిత్ర గల సింగరేణి సంస్థకు హైదరాబాద్ లో సొంత గెస్ట్ హౌస్ లేదని, రాష్ట్ర ప్రభుత్వం వారు సొంత గెస్ట్ హౌస్ కోసం వెయ్యి గజాల స్థలాన్ని కేటాయించడమే కాక శంకుస్థాపనకు విచ్చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గత 100 రోజుల్లో సింగరేణిలో కార్మికుల సంక్షేమానికి, సంస్థ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అనేక కార్యక్రమాలను చేపట్టినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సంస్థను దేశంలోనే అగ్రగామి సంస్థగా నిలబెడతామన్నారు. సింగరేణి ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మీ, కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు వివేక్, వినోద్, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ప్రేమ్ సాగర్ రావు, మాజీ ఎంపీ, భారత మాజీ క్రికెట్ కెప్టెన్ అజారుద్దీన్, ప్రాతినిథ్య సంఘ నాయకులు జనక్ ప్రసాద్ పాల్గొన్నారు.

## బిసి రాజకీయ పోరాట సమితి మండల అధ్యక్షులుగా రాజగోపాల్

**సూర్య, వీణవంక**



బిసి రాజకీయ పోరాట సమితి మండల అధ్యక్షులుగా వీణవంక మండల పరిధిలోని వల్భాపూర్ గ్రామానికి చెందిన వడ్డేపల్లి రాజగోపాల్ ను నియమిస్తున్నట్లు బిసి రాజకీయ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్, అసెంబ్లీ అధ్యక్షులు చిలక కుమార్, శ్రీనివాస్ లు నియామక పత్రాన్ని రాజగోపాల్ కు అందజేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ బిసి రాజకీయ పోరాట సమితి అధ్యక్షులుగా నాపై నమ్మకంతో నియమించినందుకు రాష్ట్ర కమిటీకి, రాజ్యసభ సభ్యులు కృష్ణయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకంతో నాకు అప్పచెప్పిన బాధ్యతను బిసి కులాలను ఐక్యం చేసి వారికి రాజకీయపరంగా ఫలాలు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. వీణవంక మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలను నియమించి బిసి రాజకీయ పోరాట సమితి గ్రామ గ్రామాన బలపేతం చేయడానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.



## తై బజార్ ను రాజేష్‌కు కేటాయింపు

**సూర్య, హుజురాబాద్**

2024 - 2025 సంవత్సరానికి గాను తై బజార్ వేలంపాట లో అధిక మొత్తంలో పాట పాడిన గుడ్డేలుగుల రాజేష్ కు టెండర్ కేటాయించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక తెలిపారు. గత ఏడాది 14,52,000 వేలంపాట నిర్వహించగా , ఈ ఏడాది 15,55,000 రూపాయలకు వేలంపాట రాజేష్ పాడడంతో అతనికి టెండర్ కేటాయించినట్లు ఆమె తెలిపారు. కాగా మంగళవారం అతనికి తై బజార్ లైసెన్సును ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజా రామ్ మోహన్ రాయ్, కౌన్సిలర్లు ముక్క రమేష్, వెంకట్ రెడ్డి, ముత్యంరాజు, నాయకులు ప్రతాపకృష్ణ, గోవిందుల భాస్కర్, సంపత్ రావు, భాషబోయిన సదానందం తదితరులు పాల్గొన్నారు.



## అమిత్ షా సమావేశానికి బయలుదేరిన బిజెపి శ్రేణులు

**సూర్య, కోరుట్ల టౌన్**

రాష్ట్ర రాజధాని హైదరాబాదులో,బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనానికి ముఖ్య అతిథిగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా సమావేశానికి కోరుట్ల పట్టణ, మండల నాయకులు మంగళవారం హైదరాబాద్ కు బయలుదేరారు. కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ జెండా ఊపి బస్సు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర నాయకులు రుద్ర శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపెల్లి సాగర్, ఎర్ర రాజేందర్, ముల్క అంజనేయులు , ఓం ప్రకాష్, వళ్ళోజి నగేష్, రాగంశెట్టి సాయికృష్ణ, దమ్మ సంతోష్ రెడ్డి, అనుమల్ల రవి, గుగ్గిల అశోక్, శ్యామ్, అజయ్, తాహెర్ భాయ్, నరవేణి అశోక్, అందుర్తి శ్రీనివాస్, చింతకింది గోపాల్, దామ శ్రవణ్, చంద్ పాషా, చింటూ, మల్లేష్, మణి రాజ్, తదితరులు హాజరయ్యారు.

## ఆదర్శ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం.

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలం ఇటిక్యాల ఆదర్శ పాఠశాలలో విద్యారంగంలో విశేష సేవలందిస్తున్న పదిమంది మహిళా ఉపాధ్యాయులకు తెలంగాణా ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాయికల్ మండలశాఖ తరపున మంగళవారం ఘనంగా సన్మానించారు.భావిభారతపౌరులను తీర్చి దిద్దే గురుతర బాధ్యత వహిస్తున్న మహిళలను పలువురు కొనియాడారు.నారీ శక్తి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీధర్, పిజిటి శ్రీనివాస్,ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్ సదాశివ్,తపస్ జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకు మహేశ్వర శర్మ,రాయికల్ మండల శాఖ అధ్యక్షులు కస్తూరి భాగ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శి యస్ గంగాధర్,నాయకులు యం. శాంతా కుమారి, వి.సంపత్ కుమార్, ఉపాధ్యాయులు పి.జ్యోతి, ఉషారాణి,రజిత, ప్రదీప తదితరులు పాల్గొన్నారు.



## సైనిక్ స్కూల్లో సోషల్ స్టడీస్ పార్ట్ టైమ్ లెక్చరర్ పోస్ట్ కు దరఖాస్తు

**సూర్య, చొప్పదండి**

తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాల, కళాశాల రుక్మాపూర్ నందు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఎన్ డి ఏ సోషల్ స్టడీస్ బోధించుటకు ( పార్ట్-టైం బేసిస్) ఎం ఏ., బి ఈ డి అర్హత కలిగి ఉండి 10 సంవత్సరములు అనుభవం కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. అర్హత కలిగిన వారు తేదీ. మార్చి 18 2024 సోమవారం రోజున ఒరిజినల్ ధ్రువపత్రాలతో ఇంటర్వ్యూ కి పాఠశాలలో హాజరు కావాలని అయన విజ్ఞప్తి చేశారు. అభ్యర్థులకు డెమో నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుందని,ఎంపిక అయిన అభ్యర్థికి నెలకి రూ.50,000/- పారితోషకం ఇవ్వబడునని తెలిపారు.

## జీరో కరెంటు బిల్లులతో సంతోషాన్ని వ్యక్తం చేసిన మండల ప్రజలు

**సూర్య, ఇల్లందకుంట**



కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఆరు గ్యారంటీల అమలులో భాగంగా గృహ జ్యోతి పథకం ద్వారా మండలంలోని ప్రజలకు జీరో బిల్లులు రావడంతో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలును ఆచరణలో పెట్టి గృహజ్యోతి పథకం ద్వారా జీరో బిల్లులు ఇవ్వడం వలన ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని, మాట నిలబెట్టు కున్నందుకు కాంగ్రెస్ పార్టీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ప్రశంసల వర్షాన్ని కురిపించారు. ఎవరికైనా గృహ జ్యోతి పథకం కింద జీరో బిల్లు రాకపోతే వారు వారి కరెంటు మీటర్ బిల్ రసీదు, ప్రజా పాలన దరఖాస్తు, రేషన్ కార్డు, ఆధార్ కార్డ్ ల జిరాక్స్ లతో ఎంపీడీవో కార్యాలయాన్ని సంప్రదించగలరని కోరుతున్నారు.

## ఇన్స్పెక్టర్‌గా ఎం సంజయ్

**సూర్య, శంకరపట్నం**



ప్రభుత్వ పాఠశాలలో ఉన్నంత చదువులు చదివి పేదరికం ఎదిరించి మట్టిలో మాణిక్యంగా వెలుగుతూ చదివే లక్ష్యంగా రాత్రనక పగలనక చదివి ఉద్యోగమే లక్ష్యంగా ముందుకు సాగుతూ పట్టుదలతో ఉద్యోగాన్ని సాధించిన సిఐ మారముల్లా సంజయ్ శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన మారముల్లా రాజల్లయ్య , రాజమ్మ ,ల పుత్రరత్నం సిఐ మారముల్లా సంజయ్, తన విద్యాభ్యాసం ప్రభుత్వ పాఠశాలలో ఇంటర్మీడియట్ డిగ్రీ హుజురాబాద్ లో చదివి పూర్తి చేశారు. మొదటి ప్రయత్నంలోనే ఎస్సైగా ఉద్యోగం సాధించి అదిలాబాద్ జిల్లా కిరమేరి మండలంలో ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం కరీంనగర్ జిల్లా జమ్మికుంట, హుస్నాబాద్, లో ఎస్సైగా సిద్దిపేటలో సీఐగా ప్రమోషన్ పొంది బాధ్యతలు చేపట్టారు. వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తల్లిదండ్రులు స్నేహితులు తోటి ఉద్యోగులు ప్రోత్సాహంతో తన ఉన్నంత చదువులు జగన్ పొంది మంచి పేరు తీసుకొచ్చారని తెలిపారు. ఉన్న ఊరు కన్నతల్లిలా తన గ్రామం కాచాపూర్ వాసులు కూడా తనను వెన్నంటి ప్రోత్సహించారు. తన తోటి స్నేహితులు ప్రోత్సాహాన్ని అతని ఉన్నంత చదువుల లక్ష్యంగా వారిని అండదండగా నిలిచాయి. రామగుండం టాస్క్ ఫోర్స్ 2 ఇన్స్పెక్టర్ గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## విద్యుత్ సబ్సిడీ అందని అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు గృహ జ్యోతి ఉచిత పథకం అందని అర్హులు ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని విద్యుత్ అధికారులు లబ్ధిదారులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు మాట్లాడుతూ ఇంటి విద్యుత్ సర్వీస్ నెంబర్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ప్రజా పాలనలో ఇచ్చిన రషీద్ జిరాక్స్ కాపీలు, సెల్ నెంబర్ తీసుకొని ఎంపీడీవో కార్యాలయంకు వెళ్లి డాటా ఎంట్రీ చేసుకోవాలని సూచించారు.

# కార్మికుల ఆత్మహత్యలు పునరావృతం కాకుండా చూడండి

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఆత్మహత్య చేసుకున్న పవర్లూమ్ కార్మికుడు తడుక శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాల ని,వారి కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా అందించాలని పవర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు మూషం రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం రాత్రి సిరిసిల్ల పట్టణం బి.వై. నగర్ లో ఆత్మహత్య చేసుకున్న పవర్లూమ్ కార్మికుడు తడుక శ్రీనివాస్ కుటుంబాన్ని వెంటనే ఆదుకోవాలని 10 లక్షల ఎక్స్ గ్రేసియా ప్రభుత్వం అందించాలని అంబేద్కర్ చౌక్ వద్ద వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పవర్లుమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్య క్షులు ముశం రమేష్, జిల్లా అధ్యక్షులు కోడం రమణ మాట్లాడుతూ గత మూడు మాసాల నుంచి వస్త్ర పరిశ్రమ బంధుపడ డం వల్ల కార్మికులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ విషయంపై అనేక



ఆందోళన పోరాటాలు నిర్వహించినప్పటికీ కూడా ప్రభుత్వం పట్టించుకోక పోవడం మూలంగా పని లేక ఆర్థిక ఇబ్బందులతో తడుక శ్రీనివాస్ అనే పవర్లూమ్ కార్మికుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకు న్నాడని ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే అని అన్నారు.దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆత్మహత్య చేసుకున్న శ్రీనివాస్ కుటుంబానికి వెంటనే 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేసియా అందించాలని కోరారు.ఇలాంటి ఆత్మహత్యలు జరగకుండా ప్రభుత్వం వెంటనే సిరిసిల్లలో మూతబడ్డ పరిశ్రమలు తెరిపించి పూర్తిస్థాయిలో అందరికీ ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ పట్ల పూర్తిగా నిర్లక్ష్య వైఖరి కొనసాగిస్తున్నందుకు నిరసనగా మార్చి 14 న సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున 24 గంటల నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుం దని ఇట్టి కార్యక్రమంలో వస్త్ర పరిశ్రమ అనుబంధ రంగాల కార్మికులు,అనుబంధ సంఘాల వారంద రూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి విమల,గురజాల శ్రీధర్, అన్నల్దాస్ గణేష్,వార్పిన్ యూనియన్ అధ్యక్షులు సిరిమల్ల సత్యం, అధ్యక్షులు ఉడుత రవి,పవర్లూమ్ నాయకులు నక్క దేవదాస్,గుండు రమేశ్,సబ్బని చంద్రాంత్, బెజుగం సురేష్, మోర తిరుపతి,వైపని నాయకులు ఎలిగేటి శ్రీనివాస్ అసాముల సంఘం నాయకులు సిరిసిల్ల రవి,చేరాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## నేతన్న ఆత్మహత్య గత ప్రభుత్వ పాపమే

**- సిపిఐ నాయకులు పంతం రవి**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల పట్టణంలో నేత కార్మికుడి ఆత్మహత్య గత ప్రభుత్వ పాపమేనని సిపిఐ నాయకులు పంతం రవి అన్నారు.మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలో పవర్లూమ్ వస్త్ర పరిశ్రమను నమ్ముకుని జీవిస్తున్న బి వై నగర్ కు చెందిన తడుకశ్రీనివాస అనే కార్మికుడు ఆత్మహత్య చేసుకోవడం చాలా దురదృష్టకరమని అన్నారు.తడక శ్రీనివాస్ ఆత్మహత్యకు గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల నేతన్నలు మళ్లీ గతంలో మాదిరిగా ఆకలి చావులు,ఆత్మహత్యలు జరగకుండా ఉండాలంటే వెంటనే పరిశ్రమంలోని సమస్యలను పరిష్కరించే విధంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి ఇక్కడి యజమానులతో, కార్మిక సంఘాలతో, ఆసాముల సంఘాలతో చర్చలు జరపాలని, గత ప్రభుత్వ పాపాలను ప్రక్షాళన చేసే దిశగా ఇక్కడి పరిశ్రమకు చేయూతనివ్వాలని కోరారు. సిరిసిల్ల పరిశ్రమకు రావలసిన పాత బకాయిలను వెంటనే చెల్లించి, యధావిధిగా బతుకమ్మ చీరలు, ఇతర ప్రభుత్వ ఆర్డర్లను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న నేత కార్మికుడు తడక శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం 10 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ జిల్లా కమిటీ తరపున డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వేణు, సోమ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల వసతి గృహాన్ని బిసి విద్యార్థి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ సందర్శించినారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకి నాణ్యమైన ఆహారాన్ని,మెనూ ప్రకారం ప్రతి వసతి గృహాల్లో భోజనాన్ని అందించాలని అన్నారు.పెరిగిన మెస్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ ఇల్లందుల ప్రకాష్,నాయకులు మట్టే శ్రీనివాస్,బిసి విద్యార్థి సంఘం హాస్టల్ కమిటీ మెంబర్స్,విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వినయ్

**సూర్య మల్యాల**



మండల కేంద్రానికిచెందిన మల్యాల రామయ్య గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు నిర్వహించగా గతసంవత్సరం రామయ్య అతని భార్య లస్మవ్వ అనారోగ్య కారణంగా మరణించారు. రామయ్య చిన్న కూతురు శిరీష వివాహం 13న నిశ్చయించగ ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కటుకం వినయ్ తనవంతు ఆర్థిక సహాయంగా 50 కేజీల బియ్యం తో పాటు పట్టుచీర అందజేశారు ఈ సందర్భంగా కాలనీవాసులు వినయ్ కి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలోయువజన కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ రెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శనిగరం తిరుపతి సోషల్ మీడియా ఇంచార్జ్ నక్కా అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## బహిరంగ సభకు తరలి వెళ్లిన మండల బిఆర్ఎస్ శ్రేణులు

**సూర్య మల్యాల**

బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కరీంనగర్‌లో ఎస్ ఆర్ ఆర్ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభకు మంగళవారం మల్యాల మండలంలోని పలు గ్రామాల నుండి బిఆర్ఎస్ శ్రేణులు వివిధ వాహనాలలో సభకు తరలి వెళ్లారు సభకు వెళ్లిన వారిలో జెడ్పిటిసి కొండపలకల రామ్మోహన్ రావు మాజీ సర్పంచులఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్ సింగల్ విండో చైర్మన్ లు సాగర్ రావు మధుసూదన్ రావు రామ్ లింగారెడ్డి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ మాజీ సర్పంచులు బద్దం తిరుపతిరెడ్డి గొడుగు కుమారస్వామి గొట్టి హనుమాన్లు టిఆర్ఎస్ నాయకులు రౌతు రవి పొన్న మల్లేష్ గౌడ్ పందిరిశేఖర్ ఆసం శివకుమార్ సురేందర్ కొంక నర్సయ్య నలువాల సంజీవ్ బెజ్జంకి చిన్న దుర్గయ్య మల్యాల గణేష్ చీకట్ల అశోక్ దొనకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడికీ సన్మానం..

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలం కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా ఎన్నికైన నాంపెల్లి వెంకటాద్రి ని వేములకుర్తి గ్రామంలోని శ్రీ సితరామ బల అంజనేయస్వామి అలయం లో మంగళవారం విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బెజ్జారపు శ్రీకాంత్,కోటగిరి వెంకటస్వామి, బెజ్జరపు శ్రీనివాస్, కోటగిరి శ్రీనివాస్, కోటగిరి అశోక్, కనపర్తి సురేష్, కనపర్తి నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## తహసిల్దార్ ముందు ఆరు వ్యక్తుల్ని బైండోవర్ చేసిన ఎస్ఐ

**సూర్య బోయినపల్లి**



మండలంలో మానవాడ గ్రామానికి చెందిన అక్రమంగా ఇసుక తరలిస్తున్న చిర్రం కొమురయ్య తండ్రి మల్లయ్య ,జనగాం సంతోష్ తండ్రి వెంకటి, జనగాం ప్రసాద్ తండ్రి వెంకటి , బోయినపల్లికి చెంది న బొజ్జ ప్రభాకర్ తండ్రి లచ్చయ్య, బూరుగుపల్లి గ్రామంలో తరచు భూముల విషయంలో గొడవలు పడుతున్న కొలుపుల శ్రీనివాస్ తండ్రి రాజమల్లు, కొలు పుల మల్లేశం తండ్రి రాజమల్లు, మొత్తం ఆరుగురు వ్యక్తులను సత్ప్రవర్తన గురించి ఎమా ర్రో పుష్పలత ముందు బైండ్ ఓవర్ చేయడమైనది. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడినా, శాంతి భద్రతలకు విఘాతం కల్గించినా కఠిన చర్యలు తిస్కోబడతాయని బోయిన్పల్లి ఎస్సై శ్రీకాంత్ హెచ్చరించారు.



## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జెడ్పి సీఈవో

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలములోని 19 గ్రామములలోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన జెడ్పి సీఈవో ఉమారాణి. స్తంభంపల్లి,గుండన్నపల్లి, బురుగుపల్లి మల్కాపూర్, అనంతపల్లి,కోరేం, తడగొండ, బోయినిపల్లి, దేశయిపల్లి. రత్నంపేట,రామన్నపేట, జగ్గారావుపల్లి, వరదవెల్లి, కోదురుపాక, నీళోజిపల్లి, నర్సింగాపూర్ , విలసాగర్ గ్రామాల పోలింగ్ కేంద్రాలను జెడ్పి సీఈవో తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులు, సదుపాయాలు కల్పించలి . ఓటర్లు వసతులు లేక ఇబ్బందులకు గురికాకుండా అవసరమైన చర్యలు చేపట్టలి సదుపాయాలు గుర్తించి ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ఇట్టి తనిఖీల్లో ఎంపీడీవో జయశీల ,కార్యదర్శిలు, బి ఎల్ ఓ లు అధికారులు ఉన్నారు.



## ఎస్ఎంసీ చైర్మన్ కు ఘన సన్మానం

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలంలోని భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో నాలుగు సంవత్సరాలు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్‌గా పని చేసిన జక్కుల రాజేంద్ర ప్రసాద్ ను మంగళవారం ఘనంగా సన్మానించారు. ప్రసాద్ దాతలు, గ్రామ నాయకులు ,పూర్వ విద్యార్థుల సహకారం తో పాఠశాల అభివృద్ధిలో క్రియాశీల పాత్ర పోషిస్తూ, గ్రామానికి పాఠశాలకు మధ్య వారధిగా ఉంటూ, పాఠశాల ఉన్నతికి దోహదపడి,మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి కి కృషి చేశారని వక్తలు కొనియాడారు.అనంతరం పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులు తొమ్మిదో తరగతి విద్యార్థులు వీడ్కోల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు యువీ రమణి, తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, వ్యవసాయ సహకారం సంఘం అధ్య క్షులు ముత్యం రెడ్డి, రామస్వామి, చిన్నయ్య, శంక రయ్య, మహేష్, గంగా ధర్, తిరుమల, కార్తీక్,గంగారాజం, శ్రీనివాస్, నర్సయ్య లు పాల్గొన్నారు.

# గల్ఫ్ అంశం మంత్రి మండలిలో ప్రస్తావనకు పొన్నం ప్రభాకర్ హామీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో 'గల్ఫ్ కార్మికుల సంక్షేమం, ఎన్నారైల సంక్షేమం' కోసం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని టిపిసిసి ఎన్నారై విభాగం చైర్మన్ డా. బి.ఎం. వినోద్ కుమార్, టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గల్ఫ్ విభాగం కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గల్ఫ్ జెఏసీ ప్రధాన కార్యదర్శి స్వదేశ్ పరికిపండ్ల, ఏనుగు రమేష్ రెడ్డి మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్ ను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. గల్ఫ్ అంశంపై తగిన చర్యలు తీసుకోవాలని



సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీంను మంత్రి ఫోన్ లో కోరారు. తర్వాత సెక్రెటేరియట్ ను సందర్శించిన గల్ఫ్ సంఘాల ప్రతినిధులు సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీంను, సాధారణ పరిపాలన శాఖ (జిఎడి- ఎన్నారై) శాఖ అధికారి శ్రీ ఇ. చిట్టిబాబును కలిసి గల్ఫ్ సంక్షేమం ఫైల్ ను ముందుకు తీసికెళ్లాలని కోరారు. గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా, గల్ఫ్ కార్మికుల సంక్షేమం బోర్డు ఏర్పాటుకు వెంటనే చర్యలు చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి ఒక ప్రత్యేక లేఖ రాశారు. ఈరోజు జరిగే మంత్రి మండలి సమావేశంలో గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకుంటామని గల్ఫ్ జెఏసి ప్రతినిధుల బృందానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. గల్ఫ్ దేశాలలో పనిచేసే తెలంగాణ వలస కార్మికులక సామాజిక భద్రతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మంత్రి అన్నారు.

## మెడికల్ షాప్ సీజ్ చేసిన జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్

**సూర్య జగిత్యాల**



మెట్పల్లి పట్టణంలో అనుమతులు లేకుండా మందులు అమ్ముతున్న మెడికల్ షాప్ ను జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ వి. ఉపేందర్ మంగళవారం తనిఖీ నిర్వహించి సీజ్ చేసినట్టు తెలిపారు. పట్టణంలోని లైఫ్ లైన్ మెడికల్ పేరు మీద ఉన్న మెడికల్ షాప్ జూలై-2018 సంవత్సరం నుండి మెట్పల్లి పట్టణంలో నడుస్తుంది. మెడికల్ షాపు లైసెన్స్ గడవు జనవరి-2024 తో ముగిసిన ప్పటికీ షాపు యజమాని రెన్యువల్ చేసుకోకుండా తన వ్యాపారాన్ని కొనసాగి స్తున్నాడు. సమాచారం అందుకున్న డ్రగ్ కంట్రోల్ అధికారులు తనిఖీ చేసి షాపులో ఉన్న పలు రకాల అల్లోపతిక్ మందులను సీజ్ చేశారు. స్వాదీనం చేసుకున్న మందులను విచారణ నిమిత్తం మెట్పల్లి కోర్టులో సమర్పి స్తామని డి ఐ తెలిపారు. ఈ తనిఖీలు ఔషధ నియంత్రణశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.నరసయ్య సమక్షంలో జరిగాయి.

## ఆర్థిక ఇబ్బందులతో నేతన్న ఆత్మహత్య

**- మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు**

**- తక్షణసాయంగా 10 వేల ఆర్థిక సహాయం**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



ఆర్థిక ఇబ్బందులతో పాటు,మద్యానికి బానిసైన నేత కార్మికుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్ల పట్టణంలోని బివైనగర్‌కు చెందిన తడక శ్రీనివాస్ అనే పవర్‌లూమ్ కార్మికుడు నిన్న రాత్రి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేస్తున్నాడు. మృతుడికి భార్య లావణ్య, ఇద్దరు కూతుళ్లు అనూష (18) అక్షయ (16) ఉన్నారు. తడక శ్రీనివాస్ మద్యానికి బానిస కావడంతో గత ఏడేళ్లుగా భార్య లావణ్య పిల్లలతో వేరుగా ఉంటుంది. మృతుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తున్నట్లు తెలిసింది. ఆరోగ్య సమస్యలతో పాటు ఆర్థిక ఇబ్బందులు ఎక్కువై జీవితంపై విరక్తి చెంది బలవన్మరణానికి పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇదే సమయంలో గత మూడు నెలలుగా ఉపాధి లేక ఇబ్బందులకు గురై చివరికి మందులు లేని స్థితిలో మనస్థాపానికి గురైన శ్రీనివాస్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు, పలువురు నేతలు కోరుతున్నారు. సిరిసిల్ల నేత కార్మికులకు బతుకమ్మ చీరల ఆర్డర్లతోపాటు ప్రభుత్వం అన్ని శాఖల ఆర్డర్లు ఇచ్చి ఉపాధి కల్పించాలని కార్మిక సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.



## కుల సంఘాల అభ్యున్నతికి కృషి చేస్తా



**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్యరాయికల్**

మండలంలోని భూపతి పూర్ గ్రామనికి చెందిన వివిధ కుల సంఘలకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కుల సంఘాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి, అట్టి నిధులు మంజూరు చేసి వారి వారి కుల సంఘాలకు ప్రోసెడింగ్ కాపీలను అందజేసారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ కుల సంఘాలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని,కుల సంఘాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల శేఖర్ రెడ్డి,రాయికల్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,రాయికల్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు జక్కుల సాగర్,వివిధ కుల సంఘాల నాయకులు,యూత్ సభ్యులు మరియు వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర నాగాలాయ హుండీ లెక్కింపు

**సూర్యరాయికల్**

మండలంలోని కొత్తపేట్ గ్రామంలో గల శ్రీ రాజరాజేశ్వర నాగాలాయ హుండీ లెక్కింపు కార్యక్రమం మంగళ వారం ఆలయ ఆవరణలో జరిగింది. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటి సభ్యుల సమక్షం లో హుండీ లెక్కింపు జరిగింది.ఇట్టి లెక్కింపు లో 2 లక్షల 72వేల968 రూపాయల ఆదాయం సమకూరి నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమం లో దేవాదాయ,ధర్మాదాయ శాఖ డివిజన్ ఇన్స్పెక్టర్ రవికిషన్ ఆలయ ఈవో విక్రం అర్చకులు చెరుకు రాజేశ్వర్ శర్మ, ఉత్సవ కమిటీ చైర్మన్ దానవీని రాములు యాదవ్, సభ్యులు ఏనుగు నాగిరెడ్డి, ముత్యం,మాద జల వెంకటరెడ్డి, బోదాసు నరసయ్య, నాయకులు ధనకంటి ప్రవీణ్,కాశినేని రాజ రెడ్డి,చకినపల్లి అశోక్,మూటపల్లి సేవా సమితి సభ్యులు, ఏఎస్ఐ దేవేందర్,కానిస్టేబుల్ శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**- మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం. - నియోజకవర్గ సమగ్రభివృద్ధికి కృషి**

**- 90 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన - పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు**

**సూర్య జూలపల్లి**

గ్రామాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మౌలిక వసతులు కల్పనకు ప్రాధాన్యత కల్పిస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళవారం మండలకేంద్రంతోపాటు నాగులపల్లె, చీమల పేట,తెలుకుంట,పెద్దాపూర్, కోనరావుపేట బాలరాజు పల్లె, కుమ్మరికుంట, వడ్కాపూర్, కీచులాటపల్లె, కాచాపూర్, వెంకట్రావ పల్లె గ్రామాలలో 90 లక్షల ఉపాధి హామీ పథకం నిధులతో పలు సిసి రోడ్లను ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలను చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజవర్గంలోని అన్ని గ్రామాల సమగ్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు, గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, ప్రజలు అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు, ఇంటి స్థలం ఉన్న వారికి ఇండ్లు నిర్మించుకోవడానికి రూ.ఐదు లక్షల ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు, పంటల సాగుకు ప్రభుత్వం రైతు భరోసా ద్వారా రైతులకు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని గ్యారెంటీలను అమలు చేస్తుందని ఉద్ఘాటించారు ప్రతి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడంతోపాటు నిర్దేశించిన గడువులోపు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తుమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్, దార బోయిన నరసింహం, లోక జలపతి రెడ్డి, పుల్లూరి వేణుగోపాల్ రావు, గండు



సంజీవ్, గొట్టేముక్కల రవీందర్ రెడ్డి, పొట్యాల శంకర్, పోచాలు, కళ్లెం కృష్ణాకర్ రెడ్డి, ఈర్ల స్వామి, సిరికొండ కొమురయ్య, వెంకటేష్, బండి స్వామి,దేవేందర్ రెడ్డి, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, మండలాధికారులు పంచాయతీ కార్యదర్శులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థలో పలువురు అధికారుల బదిలీలు

**సూర్య సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న పలువురు అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. జీఎం లు కార్పొరేట్ క్వాలిటీలో పనిచేస్తున్న సయ్యద్ హబీబ్ హుస్సేన్ భూపాలపల్లికి, మణుగూరు లో పనిచేస్తున్న దుర్గం రామచందర్ ను హైదరాబాద్ సీఎస్ఎండి ఆఫీసుకు, బెల్లంపల్లి ఏరియా రీజియన్ సేఫ్టీ గా పనిచేస్తున్న కె హెచ్ ఎన్ గుప్తాను ఆర్జీ రీజియన్ సేఫ్టీకి, ఎస్వోటు డైరెక్టర్(ఆపరేషన్స్) గా పనిచేస్తున్న డి. లలిత్ కుమార్ ను మణుగూరు కి, అడిషనల్ జీఎం లు అర్జీ రీజియన్ సేఫ్టీ గా పనిచేస్తున్న కందల రఘు కుమార్ ని బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ కీ, భూపాలపల్లి ఎస్వోటు జీఎం గా పనిచేస్తున్న బండి వెంకటయ్య ను కార్పొరేట్ (ఎస్టేట్స్) కి, మణుగూరు ఎస్ఓటు జిఎం గా పనిచేస్తున్న వీసం కృష్ణయ్య ను హెచ్ ఆర్ డి జిఎం కార్యాలయం కు, డీజీఎంలు భూపాలపల్లి లో పనిచేస్తున్న సీలెం రవీంద్రను భూపాలపల్లి ఎస్ ఓ టు జిఎం గా, కొత్తగూడెంలో పనిచేస్తున్న ఎస్. వెంకట చారిని కార్పొరేట్ ఎస్టేట్స్ కు, ఇల్లందులో పనిచేస్తున్న ఎన్ వి ఆర్ ప్రహ్లాదును కొత్తగూడెంకు, కార్పొరేట్ ప్రాజెక్ట్ ప్లానింగ్ లో పనిచేస్తున్న వి. శ్రీనివాసరావును ఎల్లందు కు, భూపాలపల్లి లో పనిచేస్తున్న ఎన్.వెంకటేశ్వర రావును అర్జీ-2 ఎస్ఓటు జిఎం గా, భూపాల పల్లిలో పనిచేస్తున్న వాసం భిక్షమయ్యను భూపాలపల్లి కేటీకే-8 గ్రూపుకు, సూపరిండెంట్ ఆఫ్ మైన్స్ భూపాలపల్లి లో పనిచేస్తున్న బి. కృష్ణ ప్రసాద్ ను భూపాలపల్లి కేటీకే ఓసిపి-2 కు, కాలరీ మేనేజర్లు మందమర్రి కాసిపేట-1 ఇంక్లైన్ లో పనిచేస్తున్న షేక్ అల్లావుద్దీన్ మందమర్రి కేకే-5 ఇంక్లైన్ కు, అడిషనల్ మేనేజర్లు ఆర్జి-1 లో పనిచేస్తున్న బి. మల్లేశం ను కొత్తగూడెం కు, కొత్తగూడెంలో పనిచేస్తున్న జి.దుర్గా ప్రసాద్ రావు ను కార్పొరేట్ కు, కార్పోరేట్లో పని చేస్తున్న వీఎన్ఎస్ ప్రసాద్ ను ఆర్జీ-1 కు, కార్పొరేట్ లో పనిచేస్తున్న టి. పోషమల్లును భూపాల్ పల్లి డివిజన్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం భూపాల్ పల్లి జిఎం గా పనిచేస్తున్న బి. శ్రీనివాసరావు ఈనెల 31వ తేదీన పదవీ విరమణ పొందుతుండగా భూపాలపల్లి జిఎం గా, కోఆర్డినేషన్ జిఎం ఎం.సురేష్ ఈ నెల 31 తేదీన పదవీ విరమణ పొందుతుండగా దుర్గం రామచంద్రం కోఆర్డినేషన్ జిఎం గా బాధ్యతలను స్వీకరించనున్నారు.



# నియోజక వర్గానికి ఎస్ డి ఎఫ్ ద్వారా రూ. కోటి మంజూరు

## -సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**సూర్య, కోరుట్ల టౌన్**



కోరుట్ల నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వ ము ప్రత్యేక అభివృద్ధి నిధి (ఎస్ డి ఎఫ్ )పథకం ద్వారా మంచినీటి వసతి కల్పన కోసం కోటి రూపాయలు మంజూరు చేసినట్లు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. మంగళవారం పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల్లో తాము కోరుట్ల నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంగా వివిధ గ్రామాల్లో నీటి ఎద్దడి సమస్య తమ దృష్టికి వచ్చిందని, నియోజకవర్గంలో ఉన్న నీటి సమస్యను కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డిల దృష్టికి తీసుకువెళ్లారని, దీనిపై స్పందించి నియోజకవర్గానికి కోటి రూపాయలు మంజూరు చేశారన్నారు. అందులో నుండి 28 లక్షల రూపాయలు మల్లాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు, అలాగే 28 లక్షల రూపాయలు మెట్పల్లి మండలంలోని వివిధ గ్రామాలకు, కోరుట్ల మండలానికి 22 లక్షల రూపాయలు ఇబ్రహీంపట్నం మండలానికి 22 లక్షలు చొప్పున నిధులు కేటాయించినట్లు తెలిపారు. నిధులు మంజూరు చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు కృష్ణారావు పేర్కొన్నారు.



## తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం

**సూర్య, మెట్ పల్లి టౌన్:**

పట్టణంలోని తిలక్ నగర్ కు చెందిన తిమ్మని విజయనిర్మల %ఱ/శీ% ముత్తయ్య ఇంట్లో దొంగతనం జరిగినట్లు మంగళవారం ఎస్సై చిరంజీవి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మార్చి 11న విజయనిర్మల మరియు కూతురు అలేఖ్య కలిసి తన అన్నయ్య ఊరు ఇబ్రహీంపట్నం కి వెళ్లినట్లు మార్చ్ 12నా మంగళవారం ఉదయం ఐదు గంటలకు వచ్చి చూసేసరికి దొంగతనం జరిగినట్లు తెలిపారు. పోయిన వస్తువుల వివరాలు ఒక జత పట్టీలు, ఒక వెండి గిన్నె, రెండు మాసాల బంగారం, ఒక ల్యాప్టాప్ మొత్తం వీటి విలువ 87 వేల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీలపై దాడులు

**సూర్య, మెట్ పల్లి టౌన్**



మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని ఐస్క్రీం ఫ్యాక్టరీలపై దాడులు నిర్వహించినట్లు సానిటరీ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్ తెలిపారు ఈ సందర్భంగా కమి షనర్ మాట్లాడుతూ విషయాలు పట్టణంలోని విశాల్ సూపర్ మార్కెట్ వెనుక ఉన్న హైదరాబాద్ కూ చెందిన తేజ కంపెనీ ఐస్క్రీం ఫ్యాక్టరీ లో దాడులు నిర్వహించి, ఫ్యాక్టరీని మూసి వేసినట్లు తెలిపారు. అనంతరం ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీ యజమానులకు లైసెన్సులు తీసుకోవాలని తెలిపారు. ఐస్ క్రీమ్ లపై మ్యాను ఫ్యాక్చరింగ్ డేట్ మరియు ఎక్స్పైరీ డేట్ లేక అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ముజీబ్, నరేష్,అశోక్ లు పాల్గొన్నారు

## అప్పుల భాదతో ఉరి వేసుకుని మృతి

**సూర్య ఇబ్రహీంపట్నం**



మండలం లోని ఎఱ్ఱాపూర్ గ్రామంలో వ్యక్తి ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మాలావత్ అమీలాల్(45) తండ్రి ధీప్లా నాయక్, లంబాడీ కులానికి చెందిన ఎర్రాపూర్ గ్రామ నివాసి, అతని ఇద్దరు కూతుర్ల వివాహానికి చేసిన అప్పులు అందధ ఆరు లక్షల రూపాయలు, అప్పుల బాధ బరించలేక శనివారం రోజున ఉదయం పదకొండు గంటలకు, అతని ఇంట్లో లుంగీ తో ఊరి వేసు కొని వుండగా, ఇంటి సమీపంలో ఉన్న అతని బార్య ప్రమీల కు అనుమానం వచ్చి చూసి చుట్టుపక్కల వారి సహాయం థో మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా డాక్టర్ మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ తీసుకెళ్ళమనగా, నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు రోజుల చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం సోమవారం ఉదయమ్ హెూప్ హాస్పిటల్ నిజామాబాద్ కి తిసుకెల్లగా హెూప్ హాస్పిటల్నందు చికిత్స పొందుతు సోమవారం రోజున సాయత్రం ఎనిమిదిన్నర సమయం లో మరణించినాడు అని మృతుడి బార్య ప్రమీల ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ తెలిపినారు. మృతిడికి ఇద్దరు కూతుర్లు ,ఒక కుమారుడు కలరు.



## ముత్తారం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన రామగుండం ఏసిపి

**సూర్య ముత్తారం**

ముత్తారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను రామగుండం ఏసిపి మడత రమేష్ మంగళవారం తనిఖీ చేశారు. నేరాలను అదుపు చేయటానికి పోలీస్ శాఖ ప్రత్యేకమైన చర్యలను చేపడుతుందని, రాబోయే పార్లమెంటు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహిస్తు ప్రజలు స్వేచ్ఛా వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా కృషి చేస్తుందని ఏసిపి తెలిపారు. ముత్తారం పోలీసు స్టేషన్ ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. పోలీసుస్టేషన్ పరిసరాలను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఏసిపి మాట్లాడుతూ పోలీసులు నేరాలను అదుపు చేయటానికి ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. రాజకీయపరమైన దాడులు, లా అండ్ ఆర్డర్ సమస్య గొడవలు సృష్టించే వారి పట్ల ప్రత్యేక నిఘా పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. చట్ట వ్యతిరేకమైన చర్యలు చేసే వారిపైన చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధుసూదన్ రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల దృశ్య కేంద్ర బలగాలతో కవాతు

**- ఎసిపి శ్రీనివాస్,**

**సూర్య శంకరపట్నం 04**



ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సామాన్య ప్రజల్లో భద్రత, విశ్వాసాన్ని పెంపొందించేందుకే ఫ్లాగ్మార్చ్ నిర్వహించినట్లు హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్, తెలిపారు.కేంద్ర బలగాలతో శంకరపట్నం మండల కేంద్రంలో, తాడికల్ గ్రామాల్లో పోలీసుల ఫ్లాగ్మార్చ్ ఎస్సై ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రజలు ధైర్యంగా, శాంతియుత వాతావరణం లో ఓటు వేసేందుకు పటిష్ట తీసుకుంటున్నామన్నారు.ప్రజలు భద్రతలు ఎలాంటి వదంతులను నమ్మవద్దని, ఎన్నికలకు సంబంధించి ఎలాంటి అక్రమాలు జరిగినా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కేశవపట్నం హైస్కూల్ నుంచి తాడికల్ వరకు వంద మంది కేంద్ర సాయుధ బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఈకవాతు లో హుజురాబాద్ రూరల్ సిఐ, వెంకటే, కేశవపట్నం, సైదాపూర్, ఎస్ఐలు లక్ష్మణ్ రెడ్డి, ఆరోగ్యం, పోలీస్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు

**సూర్య మెట్ పల్లి టౌన్**

కాంగ్రెస్ ప్రభుత్వంలోనీ సంక్షేమ పథకాలనూ అర్హులైన అందరికీ అందేలా చూస్తాను అని ఆర్ఎంపి మరియు పీఎంపీ ల సమావేశంలో డాక్టర్.బేజ్జరపు శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని నరేందర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆర్.ఎం.పి మరియు పి.ఎం.పి లు మంగళవారం నిర్వహించినా సమావేశానికి ముఖ్య అతిది గా వచ్చిన రాష్ట్ర సంక్షేమ పిఎంపి మరియు ఆర్.ఎంపి సంఘం అధ్యక్షులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్, సాయి శ్రీనివాస హాస్పిటల్ ఫౌండర్ %ు% చైర్మన్. అనంతరం వారు మాట్లాడుతూ మెట్పల్లి ఆర్.ఎం.పి, పి.ఎం.పి లు ప్రజలకు చేస్తున్న సేవలనూ కొనియాడరు. అలాగే వారు గ్రామాలలో ఉండే ప్రజలకు అందించే సేవలు అమోగం అని, మరియు వారికి ఫస్ట్ ఆడ్ ట్రీట్మెంట్ అందించే శక్తి ఒక ఆర్.ఎంపి, పి.ఎంపి డాక్టర్లకే ఉంది అని, వారి ప్రాణాలనూ కాపాడే శక్తి వారికే ఉంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ బండి శంకర్, అవుట్ల లక్ష్మణ్, బాలరాజు, కాషా గౌడ్, ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడిగా పెండెం మహేందర్

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఎన్నికలు మంగళవారం జరిగాయి.ఈ ఎన్నికల్లో జగిత్యాల దేవిశ్రీ గార్డెన్ అధినేత పెండెం మహేందర్ భారీ మెజారిటీతో గెలిపొందారు.ఇంకా ఉపాధ్యక్షుడు మర్రిపెల్లి గంగరాజం, కార్యదర్శి రాచమల్ల శ్రీనివాస్ సహాయ కార్యదర్శి మర్రిపెల్లి సాగర్, కోశాధికారి రాచర్ల శ్రీనివాస్ గెలిపొందారు. కాగా మహేందర్ ఎన్నిక పట్ల ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు యెన్నం కిషన్ రెడ్డి, వుటూరి శ్రీనాథ్, సిరిసిల్ల వేణు గోపాల్, రాచర్ల విజయ్ తదితరులు హర్షం వెలిబుచ్చారు.



## పేదింటి అమ్మాయి వివాహానికి చేయూత

**సూర్య - సుల్తానాబాద్**

సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సామాజిక సేవకులు రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు అల్లం భాగ్యలక్ష్మి- సత్యనారాయణ దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా పట్టణానికి చెందిన పేదింటి అమ్మాయి నిట్టూరి సుచిత వివాహానికి తమ వంతు చేయూత అందించారు. మంగళవారం మీ నేస్తం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సామల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన నిట్టూరి శారద స్వామీల కూతురు సుచిత వివాహానికి అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ దంపతులు 3 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు అమ్మాయికి చీరను బహూకరించారు. ఈ సందర్భంగా పేదింటి అమ్మాయి వివాహానికి చేయూత అందించిన అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ దంపతులకు సామల రాజేంద్రప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## సైనిక్ స్కూల్లో సోషల్ స్టడీస్ పార్ట్ టైమ్ లెక్చరర్ పోస్ట్ కు దరఖాస్తు

**సూర్య, చొప్పదండి**

తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాల, కళాశాల రుక్మాపూర్ నందు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఎన్ డి ఏ సోషల్ స్టడీస్ బోధించుటకు ( పార్ట్-టైం బేసిస్) ఎం ఏ., బి ఈ డి అర్హత కలిగి ఉండి 10 సంవత్సరములు అనుభవం కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. అర్హత కలిగిన వారు తేదీ. మార్చి 18 2024 సోమవారం రోజున ఒరిజినల్ ధ్రువపత్రాలతో ఇంటర్వ్యూ కి పాఠశాలలో హాజరు కావాలని అయన విజ్ఞప్తి చేశారు. అభ్యర్థులకు డెమో నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుందని,ఎంపిక అయిన అభ్యర్థికి నెలకి రూ.50,000/- పారితోషకం ఇవ్వబడునని తెలిపారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాడాలి

**- కాంగ్రెస్ విమర్శలతో కాలం ఎల్లదీస్తుంది - ఐలమ్మ విగ్రహావిష్కరణలో : ఎమ్మెల్యే డా.సంజయ్**

**సూర్య, మల్లాపూర్**

యువత చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాడాలని తెలంగాణ మళ్లీ ఆంద్రోళ్ల పాలనను తలపిస్తుందని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండలంలోని మొగిలిపేట్ గ్రామంలో రజక సంఘం ఆద్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే సంజయ్ ఆవిష్కరించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతు ప్రభుత్వం అని కూతలు కూసే కాంగ్రెస్ ప్రభుత్వం కరెంటు కోతలు, నీటి కొరతలతో రాష్ట్ర రైతాంగాన్ని వెనక్కి నెట్టుతోంది. నీళ్లు అందక ఎండిన పంటను చూడలేక రైతులు పంటలు తగలబెట్టుకునే పరిస్థితి ఏర్పడింది. కూలిన కాళేశ్వరం పిల్లర్‌ను చూపి విమర్శలు చేస్తూ కాలం ఎల్లదీస్తుండ్రు చిత్తశుద్ధి వుంటే మరమ్మత్తులు జరిపించి సాగునీరు అందించటానికి కృషి చేయండి తప్ప మళ్ళీ ఆంద్రోళ్ల పాలనను తలపించకండి. తీరు మారకుంటే తెలంగాణ ఉద్యమం కోసం కొట్లాడిన రోజులే మళ్లీ పునరావృతం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి, వైస్ ఎంపీపి గౌరు నాగేష్, నాయకులు దేవ మల్లయ్య, మాజీ సర్పంచ్ వనతడుపుల నాగరాజు, రజక సంఘ మండల అధ్యక్షులు బండపల్లి నర్సయ్య, మొగిలిపేట్ గ్రామ అధ్యక్షులు లక్ష్మి నర్సయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**-పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంబించిన మేడిపల్లి సత్యం**

**సూర్య, కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని తిర్మలాపూర్ గ్రామం లో మంగళవారం రోజు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. శనివారంపేట గ్రామం లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. గ్రామం లోని మున్నూరు కాపు సంఘం నూతన



భవనమునుప్రారంభించారు. హిమ్మత్ రావుపేట గ్రామం లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. తిప్పాయపల్లి గ్రామం లో పదుహెను లక్షల రూపాయల సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు రాజ్యాంగాన్ని రచించింది అంబేడ్కర్ అని గుర్తు చేశారు. అంబెడ్కర్ కొందరి వాడు కాదు అని అందరి వాడు అని అన్నారు. ప్రతి పేద బిడ్డ ఉన్నత చదువులు చదువుకోవాలని సూచించారు. ఉన్నత చదువులు చదువుకుంటే పేదరిక నిర్మూలనకు నాంది పలకచ్చు అని చెప్పారు. అంబెడ్కర్ ఆశయాలను తప్పకుండా కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుంది. తెలిపారు. నన్ను ఆశీర్వదించిన నియోజక వర్గం ను తప్పకుండా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తా అని తెలిపారు. ఈ



కార్యక్రమం లో తహసీల్దార్ రాజమణి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గోగూరి మహిపాల్ రెడ్డి, చిలివేరి నారాయణ గౌడ్, పిడుగు ప్రభాకర్ రెడ్డి, హిమ్మత్ రావుపేట ఎంపిటిసి డబ్బు జగన్ మోహన్ రెడ్డి,మల్లికార్జున్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, అంబెడ్కర్ సంఘం గ్రామ అద్యక్షులు తైదల అంజయ్య, మాజీ సర్పంచ్ లు,నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రజా పాలనలో అధికారుల సర్వే అంత అంతే

**- గృహ జ్యోతి పథకం కోసం - మళ్లీ మళ్లీ దరఖాస్తులు.**

**సూర్య శంకరపట్నం**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం పరిధిలోని గ్రామాల నుంచి శంకరపట్నం మండలం ప్రజా పరిషత్ కార్యాలయానికి. చేరుకున్న గ్రామాల ప్రజలు ప్రజా పాలన సర్వేలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రజలు మాట్లాడుతూ గృహజ్యోతి పథకం కోసం దరఖాస్తులు చేసుకున్నాం. కానీ కొన్ని గ్రామాల నుంచి మాకు గృహ జ్యోతి నుంచి జీరో బిల్ రావట్లేదంటూ మంగళవారం మండల పరిషత్ కార్యాలయం లో మళ్లీ దరఖాస్తులు చేసుకుంటున్నామని తెలిపారు. ప్రజా పాలన సర్వేల్లో అంతంతే సర్వే చేసిన అధికారులు చేసిన తప్పిదంతో మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేసుకుంటున్నా మంటున్న గ్రామాల ప్రజలు.

## ఇసుక ట్రాక్టర్ లను పట్టుకున్న ఎస్సై

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల ఎస్సై సందీప్ మంగళవారం రోజు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ లను ను పట్టుకున్నారు. ఉదయం సుమారు ఆరు గంటల ప్రాంతములో ఎస్సై సందీప్ అతని సిబ్బంది కలిసి పెట్రోల్లింగ్ చేయుచుండగా రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమముగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్ లను ఒకటి చింతలపల్లి వద్ద, మరొకటి సంద్రాలపల్లి వద్ద పట్టుకొని, సీజ్ చేసి, కెసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇకపై ఎలాంటి అనుమతి లేకుండా అక్రమముగా ఇసుకను తరలిస్తున్నట్లయితే ఆ వాహనములను సీజ్ చేసి సంబంధిత వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై సందీప్ తెలిపారు.

## పోలీస్ విధులను ఆటంకపరిచిన వ్యక్తుల రిమాండ్

**- జమ్మికుంట సీఐ వరగంటి రవి**

**సూర్య, జమ్మికుంట రూరల్**



పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు జమ్మికుంట సిఐ వరగంటి రవి తెలిపారు. సీఐ రవి తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామం నుండి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవా ణా చేస్తున్న ట్రాక్టర్లను జమ్మికుంట పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ లో పెట్టే క్రమంలో పోలీసు వారి విధులను ఆటంక పరిచి ఇసుక ట్రాక్టర్లను విలాసాగర్ గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు తీసుకొని వెళ్లినట్లు తెలిపారు. దీని విషయంగా వీరిపై కేసు నమోదు చేసి కేసులోని నిందితులు అయిన విలాసాగర్ గ్రామానికి చెందిన గరిగంటి అశోక్, చెవుల రాకేష్, రాచపల్లి ప్రశాంత్, చెవుల సందీప్, మోరే హరిబాబు లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. పోలీస్ వారి విధులను అనుసరిస్తూ వారి యొక్క సమయాన్ని తెలుసుకుంటూ అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారి పై కేసులు తప్పవని, రాత్రి సమయాల్లో అనవసరంగా బయట తిరిగే వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని పట్టణ ఇన్స్పెక్టర్ వి. రవి తెలిపారు.

## నేటి నుంచి క్రీడా వార్షికోత్సవ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3 & అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ &గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి గాను క్రీడా వార్షికోత్సవ వేడుకలను సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం లోని సి.ఇ.ఆర్ క్లబ్ నందు నిర్వహించబడునని అధికార ప్రతినిధి శ్రీ ముప్పిడి రవీందర్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. కావున క్రీడాకారులు, క్రీడాభిమానులు, ఉద్యోగులు ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

## 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**సూర్య, చొప్పదండి**

పట్టణంలోని జెడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల చొప్పదండిలో పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావే శానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు వి.రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని అలాగే ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని దానికనుగుణంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులు మండల విద్యాధికారి అంబటి వేణు కుమార్ మాట్లాడుతూ విద్యార్థులంతా కృషిచేసి 100% ఉత్తీర్ణత సాధించా లన్నారు. మాజీ జడ్పీటీసీ సభ్యులు సాంబయ్య మాట్లాడుతూ ఈ పాఠశాలకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని ఎక్కువ మంది విద్యార్థులు పది జీపీఏ సాధించాలని కోరారు. 10జిపిఎ సాధించిన విద్యార్థులకు నగదు బహుమతిని అందజేస్తానని తెలిపారు. ఈసమావేశంలో అంతర్జాతీయ మహిళా దినో త్సవం సందర్భాన్ని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయ సిబ్బందిని హాస్టల్ వార్డెన్ సత్యం, హాస్టల్ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. చివరగా విద్యా ర్థిని విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాల్ని ప్రదర్శించారు. సాంస్కృతిక కార్య్ర కమాలు అలరించాయి. పాఠశాల ఉపాధ్యాయులు రబియా బాసిరి, జలపతి, జలీల్, పుష్పలత, శారద, సత్యనారాయణతో పాటు మిగతా ఉపాధ్యాయ సిబ్బంది, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, భవిత సిబ్బంది, యం. ఆర్. సి సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

**సూర్య, హుజురాబాద్ రూరల్**

రైతులు సాంకేతిక పరిజ్ఞానం సంపాదించుకొని అధిక దిగు బడులు సాధించాలని హు జురాబాద్ మండల వ్యవసాయ అధికారి చందుపట్ల సునీ ల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం వ్యవసాయ శాఖ అమలు పరుస్తున్న రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒక రైతు వేదికలో రైతులతో నేరుగా శాస్త్రవేత్తలు, అధికారులు మాట్లాడే వీలుగా వీడియో కాన్ఫరెన్స్ ను ఏర్పాటు చేశారు. వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా వ్యవసాయ శాఖ రాష్ట్ర అధికారులు మరియు శాస్త్రవేత్తలు రైతులతో స్వయంగా మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. మామిడిలో పిందలు రాలుట నివారణ సూచనలను శాస్త్రవేత్త డా. సుచిత్ర, అధిక వేడి వాతావరణంలో పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి శాస్త్రవేత్త డా. శ్రీనివాస్ రైతులకు తెలియజేశారు. కార్యక్రమ అనంతరం వ్యవసాయ విస్తరణ అధికారి పొద్దుటురి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మంగళవారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారి సందేహాలను నివృత్తి చేసుకునేలా రైతు నేస్తం కార్యక్రమం ఉపయోపడుతుందని, ఈ అవకాశాన్ని నియోజకవర్గ రైతులు తప్పక వినియోగించుకోవాలని, ప్రతి రైతు మంగళవారం కేవలం ఒక గంట సమయాన్ని రైతు వేదికలో వెచ్చించి సాంకేతిక పరంగా ముందడుగు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి ఐలయ్య, టి - ఫైబర్ సాంకేతిక సహాయకుడు లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు.

## గుండారం రిజర్వాయర్ లోకి శ్రీరాంసాగర్ నీరు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం గుండారం రిజర్వాయర్ లోకి మంగళవారం శ్రీరాంసాగర్ నీరును నింపుతున్నారు. డి-83 కా లువ ద్వారా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి నీటిని సరఫరా చేస్తున్నారు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో ఇరిగేషన్ అధికారులు రిజర్వాయర్ లోకి నీటిని నింపుతున్నారు. డి-83 కెనాల్ ద్వారా 605 క్యూసెక్కుల నీరు వస్తుందని పెద్దపెల్లి ఇరిగేషన్ డి.ఈ కొవ్వూరి రాజేందర్ తెలిపారు. 12ఫీట్ల 3 ఇంచుల కెపాసిటీ కలిగిన ఈ రిజర్వాయర్ లో 9 ఫీట్ల వరకు సాగునీరు నిండిందని, మొత్తం రిజర్వాయర్ ని%శీ%డగానే బుధవారం బేగంపేట చెరువులోకి, మంథని లోతట్టు ప్రాంతాలకు సాగునీరును వదులుతామని ఆయన తెలిపారు. డి.ఈ వెంట ఏ. ఈ ప్రసాద్ ఉన్నారు.

# కల్వచర్ల గ్రామ మున్నూరు కాపు యూత్ సంఘం కమిటీ ఎన్నిక

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కల్వచర్ల గ్రామ మున్నూరు కాపు యూత్ సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు,కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా రేండ్ల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా రేండ్ల సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా రేండ్ల శ్రీధర్, కోశాధికారిగా జంగిలి సదానందం, కార్యవర్గ సభ్యులుగా కూర నాగరాజు, రాపెల్లి తిరుపతి, వరాల హరీష్, కొట్టే శ్యామ్, గౌరవ అధ్యక్షులుగా కుడిది వేణుగోపాల్, ముఖ్య సలహాదారులుగా తోట శంకర్, కొప్పుల సునీల్ కుమార్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.